ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : జి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 19 సంచిక : 12 ఆగష్టు 2014

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక

పేజీలు : 12

గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

చందా
సంవత్సర చందా:రు|| 150/-
విడి ప్రతి : రు|| 15/-

చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప||గో|| జిల్లా, ఆం||ప్ర||

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....

హైదరాబాద్,
12-07-2014

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 12-07-2014, హైదరాబాద్)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈ రోజు ఆషాడ పూర్ణిమ. వేదాలను విభజించిన వ్యాసుడు శరీరం ధరించినరోజు. దీనినే మనం వ్యాసపూర్ణిమగా, గురుపూర్ణిమగా జరుపుకొంటున్నాము. మన భారతదేశ సాహిత్యానికి వాల్మీకి, వ్యాసుడు యొక్క కాంట్రిబ్యూషన్ చాలా ఉంది. మానవజాతికి అనేక పాఠాలు, ఉపదేశాలు చెప్పారు. వేదం అంటే జ్ఞానం. ఒక ముద్దకింద ఉన్న వేదాలను ఆయన విభజించాడు. అందుచేత వ్యాసుడిని వేదవ్యాసుడు అంటారు. బ్రహ్మం గురించి వర్ణించేటప్పుడు ఎగ్జిస్టెన్స్, నాలెడ్జ్, హేపీనెస్ ఇవన్నీ చెపుతారు. ఇక్కడ నాలెడ్జ్ అంటే మన ఇంద్రియాలతోటి, మనస్సుతోటి ఎక్వయిర్ చేసేదికాదు, అది స్వరూపజ్ఞానం. మనం శ్రవణంచేసి, మననంచేసి, ధ్యానంచేసి, సాధనచేసి స్వరూపజ్ఞానాన్ని కనుక మనం పొందితే అప్పడు నీకు లైఫ్‌కు, డెత్‌కు బేధం తెలియదు. శరీరానికి ముగింపు ఉంది కాని జీవితానికి ముగింపులేదు. జీవితం కంటిన్యూ అవుతూ ఉంటుంది. అయితే సత్యానుభవం పొందినవాడికి ఈ శరీరం ఉండటానికి, చనిపోవటానికి బేధం వాడికి తెలియదు. ఈ శరీరం ఉండటం వలన లాభంకాని, శరీరం పోవటం వలన నష్టంకాని ఏమీ లేదని వాడికి తెలుస్తూ ఉంటుంది.

బైబిలు, భగవద్గీత, దమ్మపదం, ఖురాన్ ఇవన్నీ మన ప్రపంచంలో ఉన్న పవిత్రగ్రంథాలు. హిందూమతంలో ఉన్న కొన్ని అనాచారాలను బుద్ధుడు ఖండించాడు. ఆయన చెప్పిన మాటలను క్రోఢీకరించి దమ్మపదం కింద

తయారుచేసి అశోకుడు ప్రచారం చేసాడు. బుద్ధుడు ఎక్కడా హేతువాదాన్ని విడిచిపెట్టలేదు. హిందూమతం అంటే అది ఒక సనాతన ధర్మం. మనం సత్యానుభవం పొందాలి అంటే మనం ఎలా జీవించాలో, మన జీవితవిధానం ఎలా ఉండాలో అందులో చెప్పారు. మన భారతదేశానికి ఎంతో సాహిత్యాన్ని ప్రసాదించినవాడు వ్యాసుడు. ఇంత సాహిత్యాన్ని క్రియేట్ చేసినా నాకు సుఖంలేదు, శాంతిలేదు అన్నాడు వ్యాసుడు. నారదుడు ఏమని చెప్పాడు అంటే నువ్వు మంచి గ్రంథాలు వ్రాసావు కాని అందులో భక్తి తక్కువగా ఉంది అని చెపితే అప్పుడు భాగవతం వ్రాసాడు. అసలు శాంతి, సుఖం అనేది హృదయంలో నుండి వస్తుందికాని బయటనుంచి రాదు. ఒకవేళ మనం బయట నుండి ఏదైనా ఆనందాన్ని తీసుకొన్నా భవిష్యత్‌లో అదంతా దుఃఖంగా మారిపోతుంది. బుద్ధుడిని చాలామంది నాస్థికుడు అనుకొంటారు కాని ఆయన నాస్థికుడు కాదు. అంటే ఆయన భగవంతుడు ఉన్నాడని చెప్పడు, భగవంతుడు లేడని చెప్పడు. అసలు సబ్జక్టును ఎలా అర్థం చేసుకోవాలో చాలా వివరంగా బుద్ధుడు బోధించాడు. దేవుడు ఉన్నాడని మీరు ఎందుకు చెప్పటంలేదు అని బుద్ధుడిని అడిగితే "ఈశ్వరుడు అనేవాడు ఒకడు ఉన్నాడు ఆయనే ఈ జీవకోటిని వారి దేహప్రారబ్ధాన్నిబట్టి ఆడిస్తున్నాడు అని నేను చెపితే నమ్ముతావా!" అని అడిగాడు. "అంత తేలికగా నేను నమ్మలేను" అని చెప్పాడు. "మరి అలా రిపీటెడ్‌గా అడుగుతావు ఎందుకు?" అన్నాడు బుద్ధుడు.

గురుపూర్ణిమ రోజున ఎవరి గురువును వారు ఆరాధించుకోవటం, ఆయనకు కృతజ్ఞత చెప్పటం మన సాంప్రదాయం. అయితే ఈ గురువులందరికీ పితామహుడు వ్యాసుడు. తల్లిదండ్రులు మీకు ధనాన్ని ఇస్తారు, ఆస్తులు ఇస్తారు కాని జ్ఞానాన్ని ఇవ్వలేరు. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మరణంలేనిస్థితికి తీసుకొనివెళ్లలేరు. మిమ్మల్ని మరణంలేనిస్థితికి తీసుకొని పోవటం ఒక్క గురువుకే సాధ్యం. ఈశ్వరుడు మనలో అంతర్యామిగా ఉన్నాడు. కాలువలో ఉన్న నీరు మన ఇంట్లో కుళాయి ద్వారా ఎలా వస్తుందో అలాగే ఈశ్వరుని యొక్క దయ గురువు ద్వారా మీకు పనిచేస్తుంది. గురువుద్వారా కాకుండా పనిచేసిన సందర్భాలు ఉన్నాయా? అని అడిగితే మనకు రమణమహర్షిగారిలో కనిపిస్తుంది. రమణమహర్షిగారికి బాహ్యంగా ఎవడూ గురువులేడు. ఆయనకు సహజంగానే పూర్వపుణ్యం ఏదో ఉంది. ఆయన ఏమీ సాధనలు చేయలేదు. గురువు దగ్గరకు వెళ్లలేదు. ఆయన పదవతరగతి చదువుతూ ఉండగా ఇంటి దగ్గర గదిలో కూర్చుని ఉన్నప్పుడు ఆయనకు మరణానుభవం కలిగింది. మరణానుభవం ద్వారా మరణాన్ని జయించి అమృతత్వాన్ని పొందారు. ఇది పురాణం కాదు.

పురాణాలయితే కల్పించారేమో అని మీరు అనుకోవచ్చు. రమణుడు, బుద్ధుడు వీళ్ళందరూ మన చారిత్రక పురుషులు. పూర్వజన్మ సంస్కారములనుబట్టి, అలవాట్లనుబట్టి మనిషి ప్రవర్తిస్తాడు. ఈ శరీరం చనిపోయిన ఇప్పుడు మనకు ఉన్న అలవాట్లు తరువాత జన్మకు వచ్చేస్తాయి. మనలను బంధించే ఈ అలవాట్లలో నుండి విడుదలపొందకపోతే మనకు సత్యానుభవం కలుగదు.

నీకు ఉన్న తెలివితేటలతో సత్యానుభవాన్ని పొందలేవు. ఎందుచేతనంటే సత్యం అనేది నీ మెదడుకు ఒక ఆబ్జక్టుకాదు, నీ మనస్సుతో సత్యాన్ని రీలైజ్ చేయలేవు. ఉపనిషత్‌లలో ఒక వాక్యం ఉంది. ఒకవేళ ట్రూత్‌ను రీలైజ్ చేయాలని నీకు కోరిక ఉన్నా వీడికి రీలైజ్ అవ్వాలని ఆ ట్రూత్ కూడా అనుకోవాలి లేకపోతే నీకు రీలైజ్‌కాదు. నువ్వు దేనినైతే తెలుసుకోవాలి అనుకొంటున్నావో దాని దయలేకుండా అది నీకు తెలియబడదు. అది ఎవడికి తెలియబడాలి అనుకొందో వాడికే తెలియబడుతుంది. సత్యాన్ని రీలైజ్ చేయటం బుద్ధుడి మాటలలో చెప్పాలంటే అది నిర్వాణస్థితి. నిర్వాణం అంటే ఆరిపోవటం. కిరసనాయిలు దీపంలో కిరోసిన్ అయిపోయిన వెంటనే ఆ దీపం ఎలా ఆరిపోతుందో అలాగే నీకు ఉన్న వాసనలు, తలంపులు, అలవాట్లు, పునర్జన్మను తీసుకొనివచ్చేకారణాలు అన్నీపోయిన వెంటనే నువ్వు మరణంలేని స్థితిని పొందుతావుఅంటే అమృతత్వాన్ని పొందుతావు. ఇది ఆయన ఏదో చదివి చెప్పిందికాదు, ఆయన అనుభవం. ఈ మధ్య చాలామంది ఏమనుకొంటున్నారు అంటే వారు ఏవో గ్రంథాలు అధ్యయనం చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆత్మజ్ఞానం అనుకొంటున్నారు. ఇది చాలా ప్రమాదం. నువ్వు ఇంద్రియాలతో, మనస్సుతో ఎక్వయిర్ చేసిన నాలెడ్జ్‌వేరు, సెల్ఫ్ నాలెడ్జ్ వేరు. మీరు ఏదైనా గ్రంథం చదివితే అది ఇన్ఫర్మేషన్ చెపుతుంది కాని ప్రయాణం చేయవలసింది నువ్వే. మన మనస్సును పవిత్రం చేసుకోవాలి. అసలు శ్రవణం చేయటమే మనకు ఇష్టం లేనప్పడు, ఇంక మననం ఏమి చేయగలము, సాధన ఏమి చేస్తాము. ఇవి ఏమీ లేకుండా మన మనస్సు ఎలా బాగుపడుతుంది.

మనస్సును ఎలా పవిత్రం చేసుకోవాలి, దానిని ఎలా అంతర్ముఖం చెయ్యాలి అని నేను చెపుతూ ఉంటే సడన్‌గా ఒక రిటైర్డ్ తెలుగు లెక్చరర్‌గారు ఏమన్నారు అంటే మనస్సును బాగుచేసుకోవడానికి, మనస్సును పవిత్రం చేసుకోవడానికి అసలు అది ఉంటే కదా అన్నారు. మీకు ఎవరు చెప్పారు అని అడిగాను. రమణమహర్షిగారు చెప్పారు అని ఆయన అన్నారు. రమణమహర్షిగారు అబద్ధం ఎందుకు చెపుతారు? ఆయన చెప్పినమాట నిజమే. అయితే

ఎవరికి మనస్సు లేదు? సత్యానుభవం పొందినవాడికి మనస్సు లేదు. దేరీజ్ నో మైండ్ యిఫ్ ది ట్రూత్ ఈజ్ రీలైజ్డ్ అని భగవాన్ చెప్పినదానిలో దేరీజ్ నో మైండ్ అన్న దానిని పట్టుకొన్నారు, మిగిలిన వాక్యాన్ని వదిలేసారు. ఏసు ఏమన్నాడు అంటే “ఐ యామ్ దట్ ఐ యామ్. నేను ఉన్నాను, ఆ ఉన్నది ఏదో నేనై ఉన్నాను”. బైబిలులో సత్యాన్ని చాలా వండర్‌ఫుల్‌గా డిఫైన్ చేసి దేవుని కుమారుడు ఏసు చెప్పాడు. ఇక్కడ ఉన్నాను అంటే అది శరీరంగాకాదు, మనస్సుగాకాదు, తెలివిగాకాదు అంటే బి.యం.ఐ.గా కాదు. వీటిని ఓవర్‌కమ్ చేస్తేనేగాని నువ్వు ట్రూత్‌ను రీలైజ్ చేయలేవు. అంటే నీకు ఈ శరీరం, మనస్సు, ప్రపంచం ఇవి ఏమీ కనిపించకపోయినా ఆ ఉన్నదేదో ఉంది. అది బాడీలెస్, మైండ్‌లెస్, వరల్డ్‌లెస్ అండ్ గాడ్‌లెస్ ఆల్‌సో. ఇప్పుడు ఈ శరీరమే నేను అని నువ్వు ఎలా అనుకొంటున్నావో ఆ ఉన్న వస్తువే నేను అనే అనుభవం నీకు కలగాలి.

ఇండియన్ సెయింట్స్‌లో కపటం అనేది ఎలా ఉంటుందో తెలియనివాడు రామకృష్ణుడు. ఆయన స్పోకెన్ ఎక్స్‌ప్రెషన్‌లో ఎక్కడా కపటం కనబడదు. జ్ఞానం అంటే ఏమిటి అని అడిగితే రామకృష్ణుడు ఎంత వండర్‌ఫుల్‌గా చెప్పాడు అంటే “ప్రతీ మనిషి నేను, నేను అంటాడు. దేవుడు లేడని చెప్పేవాడు ఉంటాడుగాని నేనులేనని చెప్పేవాడు ఉండడు. నువ్వు ఏదైతే నేను, నేను అంటున్నావో ఆ నేను నేను కాదని తెలుసుకోవటమే జ్ఞానం” అని చెప్పాడు. ఒక్క వాక్యంలో మొత్తం మెటాఫిజిక్స్ అంతా చెప్పేసాడు. నువ్వు ఏదైతే నేను అంటున్నావో అది దేహగతమైన నేను. అది నువ్వు కాదని తెలుసుకోవాలి. “రామకృష్ణుడికి చదువులేదట, వచ్చినవారికి ఏదో ఒకటి చెపుతాడట, ఆ టీచింగ్ ఎలా వస్తోంది?” అని రామకృష్ణుడి ఇంటి దగ్గర పనిమనిషిని మహేంద్రనాథ్‌గుప్తా అడిగాడు. “ఆ కంఠంలో చదువులు అన్నీ ఉన్నవాడికి, విద్యలు అన్నీ ఉన్నవాడికి ఇంక కాలేజీ చదువులు ఎందుకు?” అని చెప్పింది. ఆ పనిమనిషి ఎంత బ్యూటీఫుల్‌గా చెప్పిందో చూడండి. అందుచేతమనం ఏవో గ్రంథాలు చదివేసి కొంత ఇంటలెక్చువల్ నాలెడ్జ్ సంపాదించి నేను ట్రూత్‌ను రిలీజ్ చేసాను అనుకోవటం మనలను మనం వంచన చేసుకోవటం. నీకు ఫ్రీడమ్ కావాలంటే “యూ మస్ట్ నో ద ట్రూత్” అని బైబిల్‌లో రిపీటెడ్‌గా చెప్పాడు. మీ తెలివితేటలతో సత్యాన్ని తెలుసుకోవటానికి అది మీ తెలివితేటలకు ఒక ఆబ్జక్టుకాదు. న్యూటన్, ఐన్‌స్టీన్ వాళ్ళు మహామేధావులు. వారు కూడా ట్రూత్‌ను రీలైజ్ చేయలేకపోయారు. ఏదో అన్నం మానేసి కూర్చున్నంతమాత్రంచేత నువ్వు ట్రూత్‌ను రీలైజ్ చేయలేవు. దైనందిన జీవితంలో నీ

బిహేవియర్ పేటర్న్‌ను బట్టి, నీ ఇంపెర్సనల్ లైఫ్‌నుబట్టి సత్యం నీకు తెలియబడాలి అని అది అనుకొంటే అప్పుడు నీకు తెలియబడుతుంది కాని నువ్వు అనుకొన్నంతమాత్రంచేత అది తెలియబడదు. ఈశ్వరానుగ్రహం లోపలనుండి రావాలి. ఆ గ్రేస్ ఎలా వస్తుంది అంటే దానికి యింపెర్శనల్ లైఫ్ ఉండాలి. రమణమహర్షిగారి చరిత్రలో ఒక చిన్న సంఘటన చెపుతాను "దిండిగల్‌లో ఏడవ తరగతి చదువుకొనేటప్పుడు రమణమహర్షిగారు, నారాయణ అయ్యర్ క్లాస్‌మేట్స్. తరువాత ఈయన ఋషి అయ్యారు, నారాయణ అయ్యర్ లెక్కల ప్రొఫెసర్ అయ్యారు. నారాయణ అయ్యర్ 1943వ సం॥లో ఒకరోజున భగవాన్ దగ్గరకు వచ్చి మనం చిన్నప్పుడు కలిసి చదువుకొన్నాము. చెడుగుడి, ఉప్పట్లు అవి కలిసి ఆడేవాళ్లము అని చిన్ననాటి సంఘటనలు చెపుతున్నాడు. అప్పుడు భగవాన్ ఏమన్నారు అంటే నారాయణ అయ్యర్ మనం చిన్నప్పుడు కలిసి చదువుకున్నాము, కలిసి ఆడుకొన్నాము. అప్పుడు నీకూ శరీరం ఉంది, నాకు శరీరం ఉంది. ఇప్పుడు కూడా నీకు శరీరం ఉంది కాని, నాకు శరీరం లేదు. శరీరం ఉన్నప్పటి మాటలు ఇప్పుడు శరీరంలేని నాకు చెపుతావు ఎందుకు? ఆ గొడవలు ఇప్పుడు అవసరం లేదు అని చెప్పారు."

మేము ప్రవచనాలు చెప్పినా, చిన్న చిన్న పుస్తకాలు వ్రాసినా మిమ్మల్ని ఏదో రమణభక్తుల కింద చేయాలని, ఏదో ఒక రూపానికి, నామానికి కట్టేయాలని కాదు. మేము మాట్లాడే ప్రతీ మాట కూడా మిమ్మల్ని సారోలెస్ స్టేట్‌కి తీసుకుపోవటానికే మా ప్రయత్నం. మీకు ఎన్ని అధికారాలు ఉన్నప్పటికీ, మీకు వెల్త్ ఉన్నప్పటికీ, హెల్త్ ఉన్నప్పటికీ ట్రూత్‌ను రీలైజ్ చేయకుండా మీరు దుఃఖంలేని స్థితిని పొందలేరు. పునర్జన్మ అనేది ఉంది. ఇది మీరు జ్ఞాపకం పెట్టుకోండి. గాంధీగారు దక్షిణాఫ్రికాలో ఉండగా మీ భార్య ఎంతోకాలం జీవించదు అని డాక్టర్లు ఆయనకు ఉత్తరం వ్రాసారు. అప్పుడు బాపూజీ భార్యకు ఉత్తరం వ్రాసారు - "ఇప్పుడు నేను దక్షిణాఫ్రికాలో బిజీగా ఉన్నాను. నేను ఇండియా రాకముందే ఒకవేళ నువ్వు చనిపోవచ్చు. ఇప్పుడు ఈ శరీరం ఉంటే ఉన్నాము అనుకొంటున్నాము, శరీరం లేకపోతే మనం ఉండము అనుకొంటున్నాము. శరీరం లేకపోయినా మనం ఉంటాము. శరీరం ఉండటానికి, లేకపోవటానికి బేధం ఏమీ లేదు. అటువంటి అబేధస్థితిని పొందటానికి నువ్వు ప్రయత్నం చెయ్యి అంతేగాని బాపూజీ గురించి ఆలోచించకు. ఈ శరీరం చనిపోతున్నా చావులేని స్థితి ఒకటి నీ హృదయ్‌లో ఉంది, దానిని రీలైజ్ చేయటానికి ప్రయత్నం చెయ్యికాని నా గురించి ఆలోచించి టైము పాడుచేసుకోవద్దు" అని వ్రాసారు. అసలు ఏది ధర్మం అని

డిస్కస్ చేస్తూ వ్యాసుడు భారతంలో ఒకమాట చెప్పాడు "ఇతరులు నీకు ఏది చెయ్యకూడదు అని నువ్వు అనుకొంటున్నావో అది నువ్వు ఇతరులకు చెయ్యకు, అదే ధర్మం. ఇతరులెవరు మనకు అపకారం చెయ్యకూడదు అని మనం అనుకొంటాము కదా! నువ్వు అలా అనుకొంటున్నావు కాబట్టి నువ్వు కూడా ఇతరులకు అపకారం చెయ్యవద్దు".

గజం బద్దపెట్టి బట్టలు ఎలా కొలుస్తామో అలాగే ఒక మనిషిని కొలిచేటప్పుడు వాడికి ఎంతధనం ఉంది, ఎంత అధికారం ఉంది అని వాడికి ఉన్న ధనాన్నిబట్టి, విద్యనుబట్టి, అధికారాన్నిబట్టి కాకుండా లోపల హృదయంలో వాట్ హి ఈజ్ అంటే హృదయంలో ఎలా ఉన్నాడు అనే దానిని బట్టి ఆ మనిషిని కొలవాలి. అంటే బాహ్యమైన విషయాలు, బాహ్యమైన చేష్టల ద్వారా ఒక మనిషిని కొలవలేము, వాడు హృదయంలో ఎలా ఉన్నాడు అనేది చూడాలి. దేహానికి సంబంధించినంతవరకు దాని పుట్టుక, చావు, పెళ్ళి, వృత్తి ఇటువంటివే కాకుండా ప్రతీ చిన్న సంఘటన కూడా ముందుగా నిర్ణయింపబడి ఈశ్వరనిర్ణయం ప్రకారం జరుగుతూ ఉంటాయి అని భగవాన్ చెపుతూ ఉంటే ఒక లాయర్‌గారు ఏమన్నారు అంటే నేను ఇప్పుడు తిరుగుతున్న ఫ్యాన్‌ను ఆఫ్ చేసాను ఇది కూడా నా తల్లికడుపులో నుండి బయటకు వచ్చినప్పడే నిర్ణయం అయిపోయిందా? అని అడిగితే నేను ఆలోచించి చెపుతాను అటువంటి మాటలు భగవాన్ అనలేదు అంతే అని చెప్పారు. అది అంతే అలా జరగవలసి ఉంది, అలా జరిగింది అంతే. ఇందులో సందేహం లేదు. నీ దేహగతమైన చరిత్ర అంతాకూడా ఈ దేహం భూమిమీదకు వచ్చినప్పడే నిర్ణయం అయిపోతుంది. ఈశ్వరనిర్ణయం ప్రకారం దేహయాత్ర సాగుతూ ఉంటుంది.

భగవాన్‌తో ఒక భక్తుడు ఏమన్నాడు అంటే "భగవాన్ మీ చేతికి కేన్సర్ వచ్చింది. ఈ కేన్సర్ మీ శరీరాన్ని తినేస్తోంది. మీ శరీరం కొంతకాలం ఉండాలి అందుచేత మీ చేతికి వచ్చిన కేన్సర్‌ను నాకు ట్రాన్స్‌ఫర్ చేయండి" అని అడిగాడు. అప్పుడు భగవాన్ ఏమన్నారు అంటే "ఈ కేన్సర్‌ను ఎవడైతే నాకు ఇచ్చాడో వాడే నీకు ట్రాన్స్‌ఫర్ చేయగలడు కాని అది నావల్ల సాధ్యంకాదు. ఈ కేన్సర్ నీకు ట్రాన్స్‌ఫర్ అవ్వాలని ఈశ్వరుడు సంకల్పిస్తే అది జరుగుతుంది కాని నేను ఊరికే ఇది నీకు వచ్చేస్తే బాగుండును అని అనుకొంటే అది జరగదు. చేసేది అంతా ఈశ్వరుడే, ఆయన నిర్ణయమే జరుగుతుంది. ఈశ్వరుడు అనేవాడు ఒకడు ఉన్నాడు అని ఆయనపట్ల నీకు డివోషన్ ఉంటే, డెడికేషన్ ఉంటే మీకు కొండంత దుఃఖం వచ్చినా అది మిమ్మల్ని ముట్టుకోదు, అంటుకోదు".

తుకారామ్‌కు ఇంట్లో పేదరికం. ఒకోసారి భార్యకూడా ఆయనను కొట్టేది. ఆయన పాండురంగడితో ఏమన్నాడు అంటే "నువ్వు నాకు చాలా కష్టాలను పంపించావు. వాటిని భరించాను. ఇంకా అదనంగా ఏమైనా కష్టాలు ఉంటే అవి కూడా పంపు. వాటిని కూడా శాంతంగా భరిస్తాను, పాయసం నోట్లో పోసుకున్నట్లుగా వాటిని కూడా ఎంజాయ్ చేస్తాను" అని తుకారామ్ చెప్పాడు. తుకారామ్ నేను గురించి చాలా వండర్‌ఫుల్‌గా చెప్పాడు. "ఈ నేనును తొలగించుకోవటానికి నేను ఏమీ ప్రత్యేకంగా ప్రయత్నాలు చేయలేదు. ఒకోసారి ప్రయాణాలలో చూడండి మన జేబులో ఉన్న పర్సు మనకు తెలియకుండానే పోతుంది, ఇంటికి వెళ్ళి చూసుకుంటే జేబులో పర్సు ఉండదు. అలాగే పాండురంగడి పట్ల ఉన్న భక్తిలో నాకు తెలియకుండానే ఈ నేను పోయింది. ఏమిటి ఈ మధ్య నేను కనబడటంలేదు అని అంటే అదిపోయింది అని అప్పుడు తెలిసింది" అని చెప్పాడు. రమణమహర్షిగారి శరీరం శవం అయ్యింది, బుద్ధుడి శరీరం శవం అయ్యింది, రామకృష్ణుడి శరీరం శవం అయ్యింది కాని తుకారామ్‌కు మటుకు వైకుంఠం నుండి విమానం వచ్చి ఆయనను తీసుకొనివెళ్ళింది. కపటం అనేది ఎలా ఉంటుందో, కోపం అనేది ఎలా ఉంటుందో ఆయనకు తెలియదు. వారిలో ఉన్న గ్రేట్‌నెస్ చూడండి. తుకారామ్ భార్య ఆయనను అనేక హింసలు పెడితే ఆశ్చర్యం చూడండి ఆయనను తీసుకొని వెళ్ళటానికి విమానం వచ్చినప్పుడు "నేను వెళ్ళిపోతున్నాను, నువ్వు కూడా వచ్చేయి" అన్నాడు. భార్య ఏమంది అంటే "నాకు ఇప్పుడు రావటానికి అవకాశంలేదు, నేను మజ్జిగ చేసుకుంటున్నాను" అని చెప్పింది. అంటే ఈశ్వరుడు ఆవిడను వెళ్ళనివ్వడు. తుకారామ్ ఎంత సఫరింగ్‌కు గురిఅయ్యినప్పటికీ నువ్వు కూడా నాతో వైకుంఠానికి వచ్చేయి అన్నాడు. అక్కడ ఏమీ రియాక్షన్‌లేదు, ఆయన డ్యూటీ చేసాడు. మనలను ఎవరైనా చిన్నమాట అంటే మనం భరించలేము వెంటనే మనకు కోపం వచ్చేస్తుంది.

రమణమహర్షిగారికి భౌతికంగా గురువు ఎవడూ లేడు. ఆయనకు అరుణాచలేశ్వరుడే గురువు. ఆయన మరణానుభవం ద్వారా మరణాన్ని జయించి అమృతత్వాన్ని పొందారు. ఈ దేహం చనిపోతోంది. దేహం చనిపోయినప్పుడు నేను కూడా చనిపోవాలి కదా మరి నేను చనిపోవటం లేదు ఏమిటి? ఈ శరీరంతో, మనస్సుతో, చావు పుట్టుకలతో సంబంధం లేకుండా మరణంలేని స్థితిని కొన్ని నిమిషాలలో రియలైజ్ చేసాడు. ఈ మరణానుభవం ఎవరి అనుగ్రహంవలన వచ్చింది అంటే ఈశ్వరుడి అనుగ్రహం వలన వచ్చింది. అందుచేత ఈశ్వరుడే ఆయనకు గురువు. ఆయన శరీరానికి మరణం వచ్చింది.

ఆ శరీరంలో ఉండగానే మరల రీబర్త్ వచ్చింది. అంటే లోపల ఉన్న సత్యంవైపుకు కళ్ళు తెరిచాడు. ఇది నోటిమాటలతో చెప్పటంకాదు, ఇది సత్యం, ఇది ఆయన అనుభవం. ఈ శరీరం చనిపోయినా, ప్రపంచం కనబడకపోయినా, దేవుడు కనబడకపోయినా ఈ శరీరం పోయిన తరువాత కూడా నేను ఉంటాను అనే అనుభవం ఆయనకు కలిగింది. ఒక పదినిమిషాల సమయంలో రమణ బికేమ్ ఇమ్మోర్టల్, అది ఈశ్వర నిర్ణయం. అసలు చేసేది అంతా గురువే చేస్తాడు, మనవల్ల ఏమీ సాధ్యంకాదు. కాలువలో ఉన్న నీరు డైరెక్టుగా మన ఇంటిలోనికి రాదు, అది కుళాయిలద్వారా వస్తుంది. అలాగే గురువుద్వారానే ఈశ్వరానుగ్రహం మనకు అందుతుంది. ఎవడైతే సత్యానుభవాన్ని పొందాడో, ఎవడైతే ఉన్న వస్తువును ఉన్నట్లుగా దర్శించాడో వాడు ఈ శరీరంతోగాని, మనస్సుతోగాని, ప్రపంచంతోగాని, దేవుడితోగాని సంబంధం లేకుండా ఆనందాన్ని, శాంతిని పొందుతూ ఉంటాడు.

"దేవుడు ఉన్నాడా? లేడా?" అని అడిగితే బుద్ధుడు మౌనంగా ఉండేవాడు. "దేవుడు ఉన్నాడా? లేడా?" అని భగవాన్‌ను అడిగితే "నువ్వు ఉన్నావా? లేవా?" అనేవారు. "నేను ఉన్నాను" అని చెప్పేవారు. నువ్వు ఉంటే దేవుడు ఉన్నాడు. జీవుడు ఉన్నప్పుడు దేవుడు ఉన్నాడు. నీకు జీవలక్షణాలు ఎప్పుడైతే పోయాయో అప్పుడు నువ్వు ఈశ్వరుడిలో ఐక్యమవుతావు. ఈ దేహబుద్ధిని, శవబుద్ధిని ఎవడైతే అతిక్రమించాడో వాడు మాత్రమే నా స్వరూపమును పొందుతాడు అని పరమాత్మ చెప్పాడు. అంతవరకు పునర్జన్మలు వెంటాడతాయి. మౌనం బంగారం, మాటలు వెండి. మౌనంగా బోధించే శక్తి కనుక మాకు ఉంటే ఇక్కడ కూర్చుని మాట్లాడవలసిన అవసరంలేదు. మాటకంటే మౌనం తొందరగా మారుమనస్సును తీసుకొనివస్తుంది. నేను గంటలతరబడి మాట్లాడుతూ ఉంటే దానివలన మీలో కొంతమందికి అయినా మీ మనస్సు భగవంతునివైపుకు తిరగకపోతే, మీ మనస్సుకు లోచూపు కలుగకపోతే ఈ సభలు అన్నీ అనవసరం, వీటివలన ప్రయోజనం ఏమీ లేదు. వీటివలన మీలో కనీసం ఒక్కరైనా దుఃఖంలేని స్థితినిపొందితే సరిపోతుంది. "ఇట్ ఈజ్ గ్లోరియస్ ఈవెన్ టు హెల్ప్ వన్ మేన్" అనేవాడు రామకృష్ణుడు. ఒక ధనవంతుడు బీదవాడికి సహాయంచేస్తే, ఒక చదువుకున్నవాడు చదువులేనివాడికి చదువుచెపితే దేశం యొక్క భవిష్యత్ మారిపోతుంది. మీరు ఇతరులకు పెట్టింది మీ కూడా వస్తుంది కాని మీరు తిన్నది మీ కూడా రాదు. బుద్ధుడు సారనాథ్‌లో మొదటగా టీచ్ చేసాడు. బుద్ధుడు ఎక్కడ కూర్చుని టీచ్‌చేసాడో అదే ప్లేస్‌లో మేము కూర్చుని మాట్లాడుకొన్నాము. ఆ చెయ్యి ఈ చెయ్యిని తాకితే ఆ స్పర్శ ఎలా ఉంటుందో

అలాగ బుద్ధుడి గ్రేస్‌ను మేము ఫీలయ్యాము. బుద్ధుడి జీవితంలో ఒక సంఘటన చెపుతాను "మానవ జాతిమీద ఆయనకు ఉన్న ప్రేమను మన బ్రెయిన్ అందుకోలేదు. మనవి స్మాల్ మైండ్స్. బుద్ధుడి సమయంలో అంగుళీమాలుడు అని ఒక దుర్మార్గుడు ఉండేవాడు. మీ జేబులో పర్సు ఉందంటే పోనీ ఆ పర్సును తీసుకోడు, ముందు మిమ్మల్ని చంపేసి తరువాత ఆ పర్సు తీసుకొంటాడు, వాడు అంత దుర్మార్గుడు. వాడు ఉండే అటవీ ప్రాంతంగుండా బుద్ధుడు వెళుతున్నాడు 'ఈ ప్రాంతాలలో అంగుళీమాలుడు అనే ఒక దుర్మార్గుడు ఉన్నాడు, వాడు మనుషులను చూస్తే చంపేస్తాడు. అందుచేత ఆ దారిలో వెళ్ళవద్దు' అని ఆయన శిష్యులు బుద్ధుడికి చెప్పారు. అయినా బుద్ధుడు ముందుకు వెళుతున్నాడు. అంగుళీమాలుడు బుద్ధుడిని చూసాడు. 'నేను మనుషుల్ని చంపేస్తాను కదా, వీడు ఇంత నిర్లక్ష్యంగా వెళుతున్నాడు ఏమిటి?' అనుకొని 'ఆగవయ్యా ఆగు, ఎక్కడికి వెళుతున్నావు?' అని అంగుళీమాలుడు బుద్ధుడితో అంటూ ఆయనను చంపటానికి వెళుతున్నాడు. అప్పుడు బుద్ధుడు వెనక్కితిరిగి 'అంగుళీమాలా! నన్ను ఆగమంటున్నావు. నేను ఎప్పుడో ఆగిపోయాను. ఇప్పుడు ఆగవలసింది నేను కాదు, నువ్వు ఆగాలి. నా మనస్సు ఎప్పుడో ఆగిపోయింది. ఇప్పుడు నువ్వు నన్ను చంపటానికి వస్తున్నావు, నువ్వే ఆగాలి' అన్నాడు. అంగుళీమాలుడు బుద్ధుడి సమీపంలోనికి వచ్చాడు. ఆ డివైన్ ప్రెజన్స్‌లో, ఆ వైబ్రేషన్స్ పనిచేయటం వలన వాడిలో ఉన్న చంపాలనే బుద్ధి సడన్‌గా పోయింది. బుద్ధుడిని చంపాలని వచ్చినవాడు కామ్ అయిపోయాడు. అంతేకాదు తరువాత వాడు మారు మనస్సును పొంది బుద్ధుడి టీచింగ్స్‌ను ప్రచారం చేసాడు అంగుళీమాలుడు."

మనకు జ్ఞానం రాకపోవటానికి మన రూపబుద్ధి, నామబుద్ధే కారణం. ఇవి రెండూ బలీయంగా అడ్డువస్తున్నాయి. ఇది ఒక మానసికమైన అనారోగ్యం. ఎంతసేపు మన పేరును గ్లోరిఫై చేసుకోవాలి అని చూస్తాము. మీరు ఇంటిదగ్గర పనులు చేసుకొంటున్నా, ఖాళీ టైములో ఏదైనా సర్వీస్ చేస్తున్నా మీరు చేసే పనులు ఎలా ఉండాలి అంటే కామ్‌గా ఉండాలి, కూల్‌గా ఉండాలి, ఇంపెర్సనల్‌గా ఉండాలి. ఇది నేను చేసాను అనే తలంపు కూడా మీకు రాకూడదు. మీరు ఎవరికైనా ఏదైనా పండు ఇస్తే ఒక సంవత్సరం జ్ఞాపకం పెట్టుకొంటారు. బుద్ధుడు మహాసామ్రాజ్యాన్ని విడిచిపెట్టేసి అరణ్యాలకు వచ్చాక నేను ఒక రాజ్యాన్ని విడిచిపెట్టేసాను అనే తలంపు కూడా ఎప్పుడూ రాలేదు. ఆల్ థాట్స్ ఆర్ సారోఫుల్. మీకు ఏ తలంపు వచ్చినా అది ఎప్పుడో ఒకప్పుడు దుఃఖాన్ని తీసుకొనివస్తుంది. బుద్ధుడి టైములో కార్లు, రైళ్ళు ఏమీ లేవు. అంతా కాలినడకన తిరిగి ఆయన బోధించాడు. మానవజాతిని అంత అత్యంతంగా,

అపురూపంగా, అద్భుతంగా, అంత ఉదారంగా ప్రేమించిన వ్యక్తి ఎవడూ లేడేమో అంత కల్చర్డ్ మేన్ బుద్ధుడు. ఆయన ఛారిటీ గురించి కూడా బాగా చెప్పాడు. "నువ్వు ఎవరికైనా ఏదైనా ఇస్తే ఎందుకు ఇచ్చాను అని బాధపడే మనస్తత్వం నీకు ఉంటే నువ్వు ఎవరికీ ఏమీ ఇవ్వవద్దు" అని చెప్పాడు. "నువ్వు ఎవరికైనా ఏదైనా ఇస్తే దానివలన నీకు సంతోషం రావాలి అంతేగాని ఏడుపు మొఖాలతో ఎవరికీ ఏమీ ఇవ్వవద్దు" అని చెప్పాడు. "మీరు ఏదైనా మంచి పని చేసినప్పుడు అది మీకు శాంతిని ఇవ్వాలి, దాని వలన మీకు సంతోషం రావాలి అంతేగాని ఎవరికైనా ఏదైనా ఇచ్చి ఎందుకు ఇచ్చాము అని బాధపడుతూ ఉంటే, ఆ ఛారిటీవలన మీరు సఫరవుతూ ఉంటే ఎందుకు ఆ దానధర్మాలు. మీకు నిజంగా గివింగ్ హేబిట్ కనుక ఉంటే దానివలన మీకు శాంతి రావాలి, సుఖం రావాలి అంతేగాని దానివలన మీకు అశాంతి వస్తూ ఉంటే మొత్తం ఇవ్వటమే మానేయండి" అని చెప్పాడు.

"బ్రహ్మం అంటే ఏమిటి?" అని ఎవరో అడిగారు. బ్రహ్మం అంటే ఎగ్జిస్టెన్స్ అంటే చాలు కాని వేదాంతంలో ఏమని చెపుతారు అంటే "ఎగ్జిస్టెన్స్ ఈజ్ బ్లిస్, ఎగ్జిస్టెన్స్ ఈజ్ నాలెడ్జ్" అంటారు. నాలెడ్జ్ అంటే అక్కడ సెల్ఫ్ నాలెడ్జ్. మనకు అర్థమవ్వటానికి అలా చెపుతారు కాని ఈ ఎగ్జిస్టెన్స్‌లోనే నాలెడ్జ్ ఉంది, పీస్ ఉంది, బ్లిస్ ఉంది. అది ఈ శరీరం పడిపోయిన తరువాత కూడా కంటిన్యూ అయిపోతుంది, మీరు ఇతర లోకాలకు వెళ్లవలసిన పనిలేదు. ఏ వస్తువుకైతే మరణం లేదో దానిని ఈ శరీరం ఉండగానే మీరు లోపల రీలైజ్ చేయగలిగితే ఇంక మీకు పునర్జన్మలేదు, నో మోర్ సారో, నో మోర్ సఫరింగ్. అందుచేత ఆ స్థితిని పొందటంకోసం ఖాళీ టైములో ప్రయత్నం చేయండి. మేము చాలాబిజీగా ఉన్నాము అంటారు. అంటే వాడికి ఏమీ పనిలేదని అర్థం. మనం గాంధీగారికంటే పెద్దపని చేస్తున్నామా? ఆయన రోజూ భగవద్గీత చదివేవారు. అంటే ఆయన బిజీగా లేడనా? ఆ సబ్జక్టు యొక్క విలువ మనకు తెలియకపోవటం వలన సాధనకు మనం కొంత టైము కేటాయించుకోలేకపోతున్నాము. దైనందిన జీవితంలో మన పనులు చేసుకొంటూ మిగిలిన టైములో మీరు సాధన చేసినా, హోలీ కంపెనీలోకి వెళ్లినా వారి వైబ్రేషన్స్ మీ మీద పనిచేస్తాయి. "నాకు ఒక అలవాటు ఉందండి, దానిని ఓవర్‌కమ్ చేయలేకపోతున్నాను" అని బుద్ధుడిని అడిగితే "నువ్వు చెప్పిన అలవాటు నాకు లేదు అందుచేత నన్ను తలపెట్టుకో ఆ అలవాటు దానంతట అదే పోతుంది" అని చెప్పాడు. సత్యానుభవం పొందినవారి సమక్షంలో గడపటం వలన, వారిని ప్రేమించటంవలన, వారిని గౌరవించటంవలన నీలో ఉన్న బలహీనతలు అన్నీ పోతాయి. నీకు మంచి స్నేహాలు దొరకకపోతే అడవిలో ఏనుగు ఎలా ఒంటరిగా తిరుగుతుందో

అలా నువ్వు కూడా బతుకు. మనకు తాగటానికి కాఫీ దొరకటంలేదని ఏండ్రిన్ తాగుతామా? అలా తాగము కదా! అలాగే మంచిస్నేహాలు దొరకటంలేదని చెడు స్నేహాలకు వెళ్ళవద్దు, నువ్వు ఒంటరిగా గడపటం అలవాటు చేసుకో. చెడుస్నేహాల వలన అనేక నీచ జన్మలు వస్తాయి.

రామాయణంలో తార అంటుంది "వాలీ అంత కోపంగా ఉన్నావు ఏమిటి? అంత కోపం ఉంటే నీకు తెలివితేటలు తగ్గిపోతాయి. సుగ్రీవుడికి ఎవడో రాముడి స్నేహం దొరికిందట, ఆయన చాలా బలవంతుడట. ఇక్కడ మనం సమయస్ఫూర్తిగా ఉండాలి. నువ్వు యుద్ధం చెయ్యవచ్చుకాని ఒక బలవంతుడైన స్నేహితుడు ప్రక్కన ఉండగా ఇప్పుడు నువ్వు యుద్ధానికి వెళ్ళటం మంచిది కాదు" అని చెప్పింది. "నువ్వు చెప్పిన సలహా బాగుంది కాని ఎవరైనా యుద్ధానికి పిలిస్తే నేను వెళ్ళకుండా ఉండలేను" అని వాలి చెప్పాడు. "ఎవరో ఇద్దరి మధ్యన యుద్ధం జరుగుతూ ఉంటే నువ్వు రఘువంశంలో పుట్టి దొంగచాటుగా వాలిని చంపుతావా రామా!" అంటే "విధి బలీయమైనది. భగవంతుడు అయినా సరే వాడు రాముడు అయినా, కృష్ణుడు అయినా, ఏసు అయినా ప్రపంచంలో జరగవలసిన సంఘటనలు ఈశ్వర నిర్ణయం ప్రకారం జరిగిపోతూ ఉంటాయి. వాటిని మనం ఆపలేము. అది అలా జరగవలసి ఉంది జరిగింది అంతే. వాటిని మనం అంగీకరించకపోతే దుఃఖానికి గురి అవుతాము. ఈ సృష్టి అంతా ఈశ్వరసంకల్పంతో నడుస్తోంది, ఇది తెలుసుకోవటం కావాలి. ఇది తెలిస్తే సుఖం, తెలియకపోతే దుఃఖం" ఇది రమణ ఉవాచ. ఎంత వండర్‌ఫుల్‌గా ఉందో చూడండి. మొత్తం ఫిలాసఫీ అంతా ఇందులో ఉంది. తార వాలితో ఏమంది అంటే "నువ్వు చనిపోతున్నావు. నువ్వు రాజువు. పరుపుల మీద పడుకోవాలి కాని ఇప్పుడు భూమిని అంటిపెట్టుకొని ఉన్నావు" ఈ మాటలు ఎందుకు చెపుతున్నాను అంటే మన జీవితాలు అన్నీ కూడా స్వప్నసమానం అని షేక్స్పియర్ చెప్పాడు. "వాలీ నువ్వు నేను కలిసి చాలా భోగాలు అనుభవించాము. ఆ ఎంజాయ్‌మెంట్స్ అన్నీ నిజం అని అప్పుడు అనిపించింది. కాని ఆ జరిగిపోయిన గొడవలు అన్నీ నిజంకాదు, అవి అన్నీ స్వప్నసమానం అని ఇప్పుడు అనిపిస్తోంది" అని తార చెప్పింది.

నీ అంతట నువ్వు సాధన చేసుకోలేనప్పుడు మహాత్ములతో సాంగత్యం చెయ్యి. వారితో సాంగత్యం వలన మన హృదయంలో ఏదో ఉంది, దానిని మనం తెలుసుకోవాలనే బుద్ధి మనకు కలుగుతుంది. ఆ ముముక్షత్వం నీకు వచ్చాక మహాత్ముల సమక్షంలో, వారి వైబ్రేషన్స్ పనిచేయటం వలన, వారి టీచింగ్ వలన వారు ఏదైతే అనుభవాన్ని పొందారో అదే నీకు హృదయంలో స్ఫురిస్తుంది. హోలీ కంపెనీకి అంత విలువ ఉంది. అందుచేత సత్పురుషుల

సహవాసం విడిచిపెట్టవద్దు. బుద్ధుడు చాలా కష్టపడ్డాడు. అంత తపస్సులు మనం చేయలేము. అందుచేత సత్పురుషుల సహవాసం మంచిది. వారు చేయవలసింది అంతా మౌనంగా చేసుకొనిపోతారు. నిన్ను ఏ గమ్యానికి తీసుకొనిపోవాలో నీకు తెలియకుండానే అక్కడికి తీసుకొనిపోతారు. ఎక్కువమాటలు మాట్లాడటం కూడా లగ్జరీ. ఎక్కువగా మాట్లాడటం వలన కలహాలు వస్తాయి. అందుచేత యుక్తంగా మాట్లాడాలి. రైట్ స్పీచ్, రైట్ యాక్షన్, రైట్ యాటిట్యూడ్, రైట్ లివింగ్ ఇలా దైనందిన జీవితంలో మీ జీవితాన్ని సరిదిద్దుకుంటూ వెళ్ళిపోతే సరిపోతుంది.

సైలెన్స్ అంటే నోరుమూసుకొని కూర్చోవటంకాదు, మీ మనస్సు అణగాలి. మనస్సు ఎక్కడైతే ఉదయించి వస్తోందో అక్కడకు వెళ్ళి అణగాలి, అప్పుడుగాని మనస్సు నశించదు. మనం నో మైండ్ స్టేట్‌కు వెళ్ళేవరకు మనం ట్రూత్‌ను రీలైజ్ చేయలేము, ద్వైతాన్ని కూడా ఓవర్‌కమ్ చేయలేము. ఈ ఇష్టాలు, అయిష్టాలు, పుట్టటాలు, చావటాలు, పోరాటాలు, కులాల గొడవలు, జాతుల గొడవలు, దేశం మధ్య సరిహద్దులు ఇవి అన్నీ కూడా నువ్వు నో మైండ్ స్టేట్‌కు వెళ్ళినప్పుడు ఇవి కనబడవు, మీరు యూనివర్సల్ అయిపోతారు. అప్పుడు మీరు అన్‌లిమిటెడ్ పీస్, అన్‌లిమిటెడ్ హేపీనెస్‌ను అనుభవిస్తారు. అది మీకు అనుభవంలోనికి వచ్చాక దానికి మించిన ఆనందంకాని, దానికిమించిన సుఖంగాని ప్రపంచంలో ఎక్కడా లేదు అని మీకు తెలుస్తుంది. మీరు ఆ స్థితిని అందుకోవాలి. అదే మీ గమ్యం. ఆ గమ్యాన్ని చేరుకొనేవరకు మధ్యలో మీరు ఆగిపోవద్దు. సాధన చేసేటప్పుడు అనేక ఇబ్బందులు రావచ్చు. మధ్యలో ఆగిపోవద్దు. గురువు మిమ్మల్ని అనుగ్రహించేటప్పుడు ఆయన అనుగ్రహిస్తున్నాడని మీ ప్రక్కవాడికి కూడా తెలియదు అంత సైలెన్స్‌గా చేస్తాడు. అంబేద్కర్ భార్య రోడ్డు మీద పేడ పోగుచేసుకొని పిడకలు చేసి అమ్ముకొని బతికింది, అంత దారిద్ర్యం అనుభవించింది. ఆమె చనిపోయేటప్పుడు రెండో పెళ్ళి చేసుకోవద్దు అని చెప్పింది. అంబేద్కర్ ఆ మాటను చాలాకాలం పోషించుకున్నాడు. తరువాత 13 సంవత్సరాలకు ఆయన హాస్పటల్‌లో ఉండగా ఒక లేడీ డాక్టరు ఆయనను పెళ్ళి చేసుకొంటాను అని అడిగింది. అప్పుడు ఆయనకు తోడు కావలసివచ్చింది పెళ్ళి చేసుకొన్నాడు. పేదరికం అంతా మొదటి భార్య అనుభవించింది. ఆయనకు సోషల్ స్టేటస్ వచ్చాక, వైభవం వచ్చాక ఆ భాగ్యంఅంతా రెండోభార్య అనుభవించింది. అది ఈశ్వర నిర్ణయం, దీని గురించి మనం ఏమీ చెప్పలేము. అన్నింటికి కారణాలు మనకు కనబడవు. విధి బలీయమైనది. మీకు ధనం అంటే ఇష్టమా అని భగవాన్‌ను అడిగితే "ధనం అంటే ఇష్టమూలేదు, అలాగని అయిష్టమూ లేదు" అన్నారు భగవాన్.

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| ఆగష్టు | 18 | జిన్నూరు శ్రీ రమణ క్షేత్రం (కృష్ణాష్టమి) |
| సెప్టెంబర్ | 23 | జిన్నూరు శ్రీ రమణ క్షేత్రం (శ్రీ నాన్నగారి పుట్టినరోజు) |

**మీ చందా గడువు ఈ నెలతో ముగుస్తున్నది.**
**కావున రెన్యువల్ చేయించుకొనవలెను.**

# భగవాన్ రమణుని అరుణాచల ప్రస్థానం

ఆగష్టునెల శ్రీరమణభక్తులకు భగవాన్ ఉపాధి మధురై నుండి అరుణాచలం చేర్చబడిన సంఘటనను, అనగా రమణుని అరుణాచల ప్రస్థానమును గుర్తుచేస్తుంది. అప్పటికి ఆరువారాల ముందు ది॥ 16-07-1896న తన 17వ ఏట, అమృతానుభవం కలిగి, దేహాత్మబుద్ధి నశించిన కారణంగా మృత్యుభీతి శాశ్వతంగా తొలగి అమృతుడయ్యారు. ఆ తరువాత 1896 ఆగష్టు 29న వేంకట్రామన్‌కు చదువుపట్ల అశ్రద్ధ కారణంగా అన్నగారి మందలింపు ఆ బాలునికి తన గమ్యమువైపు మేల్కొలుపుగా స్ఫురించింది. ఆ రోజు స్కూలులో ప్రయివేటుక్లాసు ఉందని చెప్పగా అన్నగారు పెట్టెలో ఉన్న అయిదు రూపాయలు తీసుకొని తన స్కూలు జీతము కట్టమన్నారు. అట్లే వెంకట్రామన్ పెట్టెలో మూడు రూపాయలు మాత్రమే తీసుకొని, మిగిలిన రెండు రూపాయలు అక్కడే వదలి, ఒక ఉత్తరం ఈవిధంగా వ్రాసి పెట్టి బయలుదేరారు. ఆ ఉత్తరంలో "నేను నా తండ్రి ఆజ్ఞానుసారం నా తండ్రిని వెదకుచూ ఇక్కడనుండి బయలు దేరితిని. ఇది సత్కార్యమునకే బయలుదేరుచున్నది, కావున ఎవరును ఈ విషయం గురించి చింతింపనక్కరలేదు. దీని గురించి వెదకుటకు ఏ మాత్రము ద్రవ్యము వ్యయింపనక్కరలేదు. నీ స్కూలు జీతము కట్టబడలేదు. రెండు రూపాయలు అందున్నవి. ...... ఇట్లు .......... అని సంతకం పెట్టలేదు. సంతకం పెట్టేవ్యక్తి అప్పటికే నశించాడు. 1896 ఆగష్టు 29న మధురై విడిచిపెట్టిన వేంకట్రామన్ మార్గములో అరయనల్లూరు అతుల్యనాథేశ్వరుని దర్శించుకొని, 30వ తేది రాత్రికి కీలురు చేరి, ఆ మరునాడు ఆగష్టు 31న గోకులాష్టమి రోజున శ్రీముత్తుకృష్ణ భాగవతార్ ఇంట్లో విందు భోజనం స్వీకరించి, ఆ తెల్లవారుఝామున అక్కడనుండి బయలుదేరి సెప్టెంబరు 1, 1896న పవిత్ర అరుణాచలం చేరుకున్నారు. అప్పటినుండి ఏబదినాలుగు సంవత్సరములు జీవన్ముక్త స్థితిలో అతి సామాన్యునివలె సంచరించి సకల మానవాళిని స్వరూప ఎరుకలోకి మేల్కొలుపుటకు తన బోధ, సమక్షము, జీవిత విధానం ద్వారా వెలకట్టలేని మహోపకారం చేసారు.

**ఓం తత్ సత్**

**- చావలి సూర్యనారాయణమూర్తి, అమలాపురం**

## మోహానికి మూలకారణం అజ్ఞానం - దాని నాశనానికి గురువును శరణు పొందాలి - 1

దేహాత్మభావన వల్లనే మోహం పుట్టుకొస్తుంది. నిజంకానిది ఏదో దాన్నే మనం ఇది నిజమని నొక్కి చెబుతాము. అదే అజ్ఞానం. నిజానికి మన ఉనికి కన్న భిన్నంగా ఈ సృష్టిలో ఏదీ లేదు. ఎదుటివాడు మనకంటే ఎక్కువ అనుకొంటే అసూయత పుడుతుంది. తక్కువ అనుకుంటే అహంకారం పొడుచుకొని వస్తుంది. నిజం చెప్పాలంటే ప్రేమించే మనస్సు అసూయపడదు. అసూయపడే మనస్సు ప్రేమించలేదు. మనకు భేదబుద్ధి ఉన్నంతకాలం కామక్రోధాలు ఏర్పడుతాయి. ఎరుకను కవ్వంగా చేసుకొని మనస్సును తాళ్ళుగా చేసుకొని గురుదేవా పాహిమాం, రక్షమాం అనే సంకీర్తనతో చిలకరించినప్పడే మనకు నవనీతం లభిస్తుంది. మన జీవితాన్ని ఈ పనిలో నైవేద్యంగా సమర్పించుకొంటే ఆ గురుదేవులు, మనవాడు అవుతాడు. హృదయ దుర్బలులకు ఇంద్రియాలను అరికట్టటం చేతకాని పని. ఇంద్రియ నిగ్రహం ఒక తియ్యని ఫలం. అది నిరంతరం కృషివల్ల, గురు అనుగ్రహం వల్ల సిద్ధిస్తుంది. జాగరూకతతో జరుగు గురుప్రార్ధన, ఉపాసన ఈ ఫల ప్రాప్తికి మూలాధారం. మనం అసత్య జీవ వనంలో అశాంతిలో ఉన్నామని, శాంతికోసం గురువు వద్దకు వస్తాము. అది సహజమే. మన 'ఆర్తి'ని గ్రహించి మనలను గురువు ఆకర్షింపచేసుకొంటాడు. అది కూడా దైవీప్రణాళిక ప్రకారం జరిగితే మనలను సన్నిహితునిగా తీసుకొంటాడు. అప్పడు మన అహంకారం బీజం కూడా లేకుండా కాలిపోయేలా చంపుకో గల్గుతాము. సద్గురువు పై విషయంలో అగ్నిలా ఉంటారు. ప్రతీ సాధకుడు గురువు వద్దకు వచ్చేటప్పడు తన ప్రారబ్ధ నాశనం అనే పోరాటంలో ప్రవేశిస్తాడు. మానశికంగా చితికిపోయి, చిన్నాభిన్నమై విషాదంగా వస్తాడు. ఎందుకంటే తన అహంకారాన్ని తృప్తిపరచలేడు. గురువు సంతృప్తి పరుస్తాడనో ఏదో ఆధారం కనుక్కోవచ్చు అని భావిస్తాడు. గురువు మనలను వేరే కారణం కోసం మనలను వలవేసి పట్టుకొంటాడు అనే విషయం మనకు తెలియదు. మనలను ఎన్నో సూక్ష్మమార్గాలలో ఆయన పిలుస్తూ తన వైపుకు లాక్కొంటాడు. రోగిని అనేక పరీక్షలు చేసి ఆపరేషన్ గదిలో ప్రవేశించాక ఆయన ఏమి చేసినా ఒప్పకోకపోతే శస్త్రచికిత్స సాధ్యంకాదు. అలాగే అహంకారమనే రోగి గురుమండలిలోకి వెళ్ళాక ఆయన ఏమిచేసినా ఆయన ఇష్టానికి వదిలివేయాలి. అప్పడే మనం పూర్తిగా ఆయనకు సమర్పణం పొందుతాము. మనం ఏదైతే కాదో దానితో తాదాత్మ్యత పొంది ఉన్నాము. ఆ భాగాన్ని కోసేయాలి. అప్పడే ఉనికి అనుభూతి పొందగల్గుతాము. అది మన పుట్టుకకు ముందు ప్రస్తుతం ఉంది. మన శరీరం మరణించినా ఆ ఉనికి అక్కడే ఉంది అని అనుభూతిని కలుగ జేస్తాడు. నిజానికి ఆ ఉనికి చాలా రూపాల్లో దాగి ఉంటుంది. ఆ నిరాకారాన్ని పొందాలంటే మనకు గురుసహకారం ప్రధానంగా కావాలి. అప్పడే కృతార్థులమౌతాము.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్ధవరం**